స్కెచ్

"కోనేటిరావు"

(ప్రభుత్వ ఉద్యోగంలో పరామర్శ)

'వసంత విహారి'

ఆంధ్రదేశంలోని అనంతకోటి కచేరీలలో ఓ కచేరిలో శ్రీ కోనేటి రావు ఓ గుమాస్తా. కోనేటిరావును గురించి అతని జీవిచరిత్రనుగురించి మనకంతగా తెలీదు. అయినా కోనేటి రావు 'గుమాస్తా' అని విశ్వంభరు డంటాడు. కానీ అందులో నిజ మేమీలేదు. కోనేటిరావు చదువు కొనే రోజుల్లో కలెక్టరవుతాడని అనుకుంటూ వుండేవారు ఆ పరిసరాల్లోని జనం. ఉద్యోగంలో జేరిన కొత్తలో తాసిల్దారు అవుతా ననుకొనే వాడు కోనేటిరావు తనలోతాను. చివరకితను పదిసంవత్సరాల నుంచీ అదే గుమాస్తా - ఆఖరి తరగతి గుమాస్తా - పనే చెబినిస్తున్నాడు. అయితే కోనేటిరావు మాత్రం నిస్వార్థుడు. ఈ విధంగా కోనేటిరావు అతని ముగ్గురాలు వగైరా, వగైరా అంతా యిదే విధంగా గుమాస్తాలుగానే రిటైరయ్యారు. కాబట్టే కోనేటిరావు పుట్టుకతోనే గుమస్తా అన్నాడు 'కోనేటిరావు వంశ పరిశీలకుడు' విశ్వంభరుడు.

మొదట్లో కోనేటిరావు కలబుకనే వాడు. ఏ మెన్నిస్‌లోనో యెలాగో తనో చీఫ్ ఇంజనీరుగా పనిచేస్తున్నట్లు, ప్రపంచంలోని ప్రజల నాగరికతకు చిహ్నమైన అమెరికాలో అయనకు ఘనసన్మానానికి యేర్పాట్లు చేస్తున్నట్లు, ఆ కలలు మధ్యలోనే కరిగి పోతుండేవి. అయినా ఆ మొదట్లో ఆదేపనిగా కలలుమాత్రం వచ్చేవి.

కోనేటిరావు తాలూకు శ్రీమతి సినిమాల్లో శ్రీమతిలాగా మహాపతివ్రతాగాను, అతిగయ్యాళికాదు. అతి సామాన్యమైన మనిషి. అందుకే మొదట్లో మహా యిదిగా భోరుమంటూ వుండేవాడు పాపం కోనేటిరావు. ఈ విధంగా ప్రారంభమైన ప్రేమయుత కోనేటిరావుగారి జీవితం రానురానూ గులాబి పువ్వులు లేని ముళ్లమోడులా తయారవటం నిజంగా విచారించవలసిన విషయం.

పదంతరు యుద్ధాతథం అర్థం, రూపాయి తీసుకొని పనిచేసి పెడ్తాడని. దేం తీసుకొన్నా అతిశాదు ధరంచే ప్రియమైన కోటుతాలూకు కన్నాలు ఎప్పటికప్పుడు క్షుద్ధ అవుతూనే వున్నాయి. కానీ, తరగటమూ లేదు; కోటు మానటమూలేదు. పాపం కోనేటిరావు లంచగొండి అని ఎవరన్నా అంటే వారి అమాయకత్వానికి మనం జాలిపడాలి.

పై ఆఫీసర్లు దీవెనలిస్తూ వుంటారు. క్రింది సిబ్బంది వెక్కిరిస్తూవుంటారు. అయినా గమ్మత్తైన నిజమేమంటే కోనేటి రావు తొణకడూ, బెణకడు. అందుకనే గుమాస్తాల రిక్రూట్‌మెంటుకు కూడా వంశపారంపర్యత వుంటే 'డిసిప్లినరీ కాడర్' ఏర్పడుతుందని విశ్వంభరుడి వాదన. కోనేటిరావు తాలూకు తాతలు వగైరా గుమాస్తాలు కావటంవల్లనే 'యితగాని'లో యింత ఓర్పు, సహనం, దిగ్రమిగుడు గుణము (తిట్లు, దీవెనలు) యింత అమితంగా కన్పడుతున్నాయని అతగాడి బుజువు. నిజానికి అంతేనేమో అనిపిస్తుంది. మొన్నీ మధ్యనవచ్చిన 'డైరక్టుగా' ఆఫీసర్ల నాయన మనవాడి మొఖాన 'పాలు' గిరవాటువేస్తే నవ్వుకుంటూ తిరిగొచ్చాడు. అట్లాగా అని చాలామంది బహుశా యినేమన్నా 'వేదాంత సంబంధీయ జేమో'నని అనుమానపడేరు. ముమ్మాటికాదు.

గడ్డురోజుల్లో కోనేటిరావుబలగం ఖర్చులూకు జీవితాల్ని ఆసాంతాగా తీసుకొని ఒక 'ఎర్రరంగు' తాలూపు మనిషి ఓ నాటకం వ్రాసి పిల్ల జీవితాల్లోనిగుట్టు, పట్లుబయటపెట్టాడు. అంతోపరకు పిల్ల నడుపుకుంటున్న సంఘానికి ఇంకో అడ్డగోలు జీవిత మేమార్చాడు. ఆ సంఘానికి ప్రతితరహవా వీరు కోరికల్ని గురించి ఎవరన్నా తే వీరు అడగకలబ్బకోన్నారో ఆయన్నే అధ్యక్షుడుగా ఎన్నుకొని తతంగం నడుపుకోటంతో పని సగంలో సగం కలిసొస్తుందటం. ఇదీ కోనేటిరావు ఉన్న వాతావరణం.

♦ ♦ ♦

ఆఫీసులో ఓ ఆదివారం పనిగంటలు రాత్రిస్తుడు గుర్తిలాంతేరు ముందు కూర్చున్న కోనేటిరావు ఎగిరి గంతు వేశాడు. కోనేటిరావు యింటిలో శ్రీమతి నిద్రలో కలుకుక్కుమని "ఇదేమన యింకా రాలేదూ?" అని అనలోతనే ప్రశ్నించరుకొని "ఎప్పుడూ యిలేనే, యీ మనిషితో వేగలేట్రా?" అని ఓ ప్రశ్నలాంటి జవాబు చెప్పుకొని మళ్ళీ నిద్రకు పడింది.

ఇంతకూ కోనేటిరావు ఆ రోజు రాత్రి ఎగిరిగంతు వేయటానికి కారణం తను మూడు రోజులనుంచి బొప్పి పట్టున్న 'ఎక్కౌంట్ ఫిగర్' కుదిరిందట. ఈ విషయం వెంటనే పై అధికారికిచెప్పి ఆయన తాలూకుకోపాన్ని తగ్గించి తెల్లార ఝాముకే స్పెషల్ ప్యూన్‌ను పంపాలి. ఇంత కర్మకాండ ముందున్న పనికి 'ఫిగర్' కుదిరేటప్పటికి అంత సంతోషపడి పోయేదు పాపం అల్పసంతోషి.

కోనేటిరావు తాలూకు ఫ్యాక్టరీకి సెలవుటూలేదు. పనిగంటలూ, లేదు యాలు అసలేలేవు. అది సర్కారు తాలూకు ముఖ్యమైన కర్మాగారం. అది గడియారం లాంటిదని ప్రతి ఆదివారమూ 'పర్మిషన్' మీద పాకుగూళ్లుతిరిగొచ్చే పైఅధికారిఅంటూ వుంటాడు. అందుకని ఆ కర్మాగారపు ప్రధాన ద్వారానికి తాళాలువెయ్యాలు. పాపం విసుగొచ్చి ఈతలుపులుమాత్రం ఎందుకు దండగ అన్నాడు కోనేటి రావు మొదట్లో.

ఉద్యోగంలో చేరకముందూ, కాలేజీ చదువుకుముందూ కోనేటిరావు మంచి కళాభిమాని, పత్రికాపాఠకుడు, సారస్వతాభిలాషి, సాహిత్య సేవకుడు. ప్రస్తుతం నాటకాలు చెప్పమంటే గుక్కలేలేస్తాడు. పెద్దాయన ఎవరంటే 'మహాభారతి' నవయితే అని జవాబు చెప్పినా కోనేటిరావును గురించి మనం నవ్వలేము.

* * *

కోనేటిరావుకు రానురాను ఏ శీలకు ఆ శీల తీయటం చేరవైంది. ఇలాంటి వాళ్ళను గురించే, అఫీసుకు పోగానే తలకాయ చేబిల్ మీదపెట్టి పనికి దిగుబాడని అనేవాడు శ్రీ శ్రీ. అసలు ఇప్పుడతనికి ఆ పైమర తుప్పుపట్టి పనిచేయటం మానివేసిందని విశ్వంభరు డంటున్నాడు. ప్రస్తుతం చేతులతాలూకు శీలలు మాత్రమే అమితంగా వరవడి కలిగియున్నాయని తెలుస్తోంది. అందువల్లే రోజుకు అయిదారు, ఫాడ్‌లు వ్రాసి పారేస్తాడట - ఆవలీలగా- !

ఇదీ కోనేటిరావు తాలూకుజన్మ.

కోనేటిరావు ప్రభుత్వమనే యంత్రంలో ఓ మర. ఆమరలోని శీలలు కోనేటిరావును నిలుపు తున్నాయి. కోనేటిరావు ఫ్యాక్టరీ ఓ గడియారం- అది ఆగదు. ఆదివారమంటూ లేదు దానికి. కోనేటిరావు శ్రీమతి రాత్రిపుడు (ఆదివారమైనా!) పదిగంటలు వరకు మగతనిద్ర పోతుంది. కోనేటిరావు ఆంధ్రదేశంలోని అనంతకోటి కచేరీలలో ఓ గుమాస్తా.

కథానిక

జమున

మూలం: శ్రీ కిషన్‌చందర్

అనుసరణ: శ్రీ యస్. డి. షహీద్

జమున సాగ్రాలో వుండేది. సాగ్రా అనానమంచి బ్రాహ్మణ వర్గానికి ఫ్రాంవరంగా వుంటున్న గ్రామం. గడిబిడిగా అల్లుకున్న కాశ్మీర్ పర్వతాల్లో నీమూల లోయ గర్భంలో ప్రపంచంలోనుంచి ఒంటరిగా కనిపిస్తుంది. ఇక్కడ రెండు కొండలు సాగ్రాచుట్టూ పెట్టని కోటలా నిలబడ్డాయి. మందమద్దాలా ప్రతి ఉదయం తూర్పుకొండ చీల్చుకొచ్చే సూర్యబింబం ఎర్రగుడి ఇవతలి కొండశిఖరాలలోకి కుంగిపోవటం సాగ్రా ప్రజలకు 'జ్యా' ఆకారంలో కనిపిస్తుంది. ఈ 'జ్యా' గమనాన్ని బట్టి వాళ్ళు ఋతువులు నిర్ణయించుకుంటారు. వేసవిలో 'జ్యా' నీటి మడుగునుంచి నిటారుగా బయల్దేరి రెండు కొండల్ని చీల్చుకొని శరవేగముతో ప్రవహిస్తున్న కొండవాగులో అంతర్ధాన మవుతుంది. ఆ డేరోజుల్లో మొక్కజొన్న పైరువేసి, గట్లమీద మిర్చి పండిస్తారు. కాలవపక్క పొలాల్లో నీరు దండిగా వుండటం వల్ల వరిపైరు ఏపుగా పెరుగేది. అప్పుడప్పుడు వర్షాలు తక్కువై పంట వరద పాలై పోవటంకూడా కద్దు. చలికాలంలో నదీ ప్రవాహం తగ్గి నిలకడగా ప్రవహిస్తున్నప్పుడు మాత్రం సాగ్రా ప్రజలు మళ్ళీ పొలాలు దున్ని హెచ్చుపంట పండించాలని ప్రయత్నించేవాళ్ళు.

సాగ్రాకు పగటిపొద్దు తక్కువ, రాత్రిపొద్దెక్కువ. ఎండ తీవ్రంగా నాలుగు ఘడియల పొద్దైనా వుండదు. పగలంతా ఆకాశం నిట్టూరుస్తున్నట్టు తెల్లని మందుతెర కప్పుకుంటుంది. రాత్రి నల్లని చీకటి దట్టంగా వ్యాపిస్తుంది. ఆ చీకటికి భయపడి మారం గా పారిపోతున్నట్టు నక్షత్రాలు నిప్పురవ్వల్లా కనిపిస్తాయి. చలికాలంలో వాడిమొనలా శరీరాన్ని తాకివేయగలి. దానికి తోడు ఆకాశంనిండా నల్లని సుబ్బులు, ఉరుములు, మెరుపులు! ఒక్కముక్కలో చెప్పాలంటే సాగ్రాకు రెండే రెండు ఋతువులు. ఒకటి సంక్షిప్త వసంతం, రెండోది సుదీర్ఘశిశిరం; పంటలు కూడా రెండే. మొక్కజొన్న, వరి.

శిశిరంలో సాధారణంగా సాగ్రా ప్రజలు ఇతర ప్రాంతాలకు పోయి వంటపనికి కుదురుకుంటారు. కొంతమంది దూరంగావున్న సంతలకెళ్ళి ఊళ్ళు, బెల్లం తెచ్చుకుంటారు. స్త్రీలు మాత్రం ఇళ్ళల్లోనే వుండి దారం వడుకుతారు. ఉన్నివస్త్రాలు, దుప్పట్లు, స్త్రీలకోసం నాజూకైన రంగులు వాళ్ళ చేతులమీదే తయారవుతాయి. పాటిమీద రంగురంగు దారాలతో రకరకాల డిజైన్లు కుట్టి అందంగా అలంకరించుంటారు.

సాగ్రాలో గమారమి వందగడపలుంటాయి. అవంద గడపలమీద గ్రామపెద్ద పెత్తనం చెలాయిస్తుంటాడు. ఆయనే ఆ గ్రామానికి అధికారి. కులపెద్ద. బైటప్రపంచంతో సంప్రదింపులు మొదలుకొని గ్రామంలో శాంతిభద్రతల పర్యవేక్షణ వరకూ ఆయనద్వారా జరగవలసిందే! దర్గరదర్గరగా ఆయన ఆ గ్రామానికి ప్రతినిధి అనిచెప్పాలి. సాగ్రాబైటి ప్రపంచంలో రకరకాల మార్పు లొచ్చాయి. ఆర్యులు, మంగోలులు, టిబెట్టువాళ్ళు, నేపాలీలు, పైనావాళ్లు మొగలులు అంతరించిపోయారు. చివరికి డోగ్రా ప్రభుత్వం స్థిరపడింది. రాజకీయంగా యిన్ని పరిణామాలొచ్చినా సాగ్రా చెక్కుచెదరలేదు. వాళ్ళ జీవితప్రమాణం పెరగలేదు, తగ్గలేదు. పూర్వంనుంచి యిప్పటి వరకూ పంటలూ నాలుగోవంతుకన్నా క్రింద ముట్టిశిస్తుతున్నారు. వెట్టివారికి, శిస్తుబాకి, కరణంగారి కుటుంబఖర్చులు మొదలైనవన్నీ వాళ్ళే పెత్తినే పడతాయి. పోగా మిగిలిన అరపంటలో సుప్పాతక కౌలు క్రింద పిండుకొనేవారు.

ఈ సాగ్రాలోనే జమున వుండేది. జమునభర్త వ్యవసాయం, వ్యాపారం రెండూ చేసేవాడు. జమునఇల్లు కొండవాగుకు వైరుతీమూల చిన్నగట్టుమీద వుండేది. ఇంటిముందు బాహ్య ప్రపంచంతో సంబంధం కలుపుతూ సాగ్రా గుండా ఈశాన్యంగా పర్వత శిలల్లోకి పడిపోయే సన్నని బాట కనిపిస్తుంది. సాగ్రాకి జమునఇల్లే అంగడి. ఆనాడు దారే రాజబాట. జమునభర్తఒకరోజు యీ రాజబాట ముందున్న కొండవాగు దాటుతూ వుండగా ప్రవాహం ఆకస్మాత్తుగా పెరిగి నీటి అడుగున దాగివున్న బండరాళ్ళకు ఢీకొన్నాడు. అతని తలపగిలి మెదడు నజ్జు నజ్జు అయిపోయింది. ఎముకలన్నీ విరిగిపోయాయి. మొత్తం మీద ఇది వాడి కర్మే అనండి, లేకపోతే ఈశ్వరేచ్ఛ అనండి, లేదా జమున దౌర్భాగ్యం అనండి, పోనీ ముక్కుపచ్చలారని కుర్రాడి దురదృష్టం అనండి—మొత్తంమీద అతని శరీరం బూడిద పాలవ్వటం, జమున విధవ కావటం తప్పలేదు జమునకి భర్త దనిపోయినందుకు కలిగిన విచారం కన్నా పోతూపోతూ పసుపూ కుంకం పోలుచుకుపోయాడే అన్న విచారం ఎక్కువైంది. ఎంతో ముద్దటగా కొనుక్కున్న చీరలన్నీ మూలపడ్డాయి. శరీరంమీద ఒక్కనవ్వైనా నిలవలేదు. అవన్నీ పెట్టె అడుగున కనిపించినప్పుడల్లా కుళ్ళి కుళ్ళి ఏడ్చేది. ఇప్పుడు తిన అందమైన శరీరాన్ని ఏ వెధవా హత్తుకోడు. ఏ గాడిద కొడుక్కీ తన బుల్లిపెదాలు అందుకొని, నడుం చుట్టూ చేతులు చుట్టే దమ్ము లేదు. రాత్రిళ్ళు జమున ఆలోచనలు నలిపేస్తుండేవి. ఉదయం శవపు దర్గర అన్నీ ఏకరువు పెట్టేది. ఆయనకి యిన్నీ పట్టించుకొనే తీరికా, అవకాశం వుంటుందా? మైలు రాయగ్గానే మెదలకుండా వూరుకొనే వాడు. దేవుడు వూరుకున్నా ఊళ్ళో పెద్దలుమాత్రం మెదలకుండా వుండలేకపోయ్యారు. మనశ్శాంతికోసం ఏవో నాలుగుముక్కలు చదువుకున్నవి, చదువుకోనివి వల్లించి, వాళ్ళ కర్తవ్యం కాబట్టి కొన్ని సూచనలు, సలహాలు చెప్పారు. గ్రామ పెద్ద తన అమూల్య సందేశాన్నికూడా పంపాడు. మొత్తంమీద జమున యీ సంసారబంధనాలు తెంచుకొని, శివాలయంలో దేవదాసిగా వుండటం మంచిదని, కుర్రాడు, కొట్టు, పొలం తమ సొత్తుమీద పడతాయని వాళ్ళ విజ్ఞప్తి. కాని జమున దేనికీ ఒప్పుకోలేదు. ఒద్దన్నా, మా బ్రాహ్మణ్యం మంటకలిసిపోతుందన్నా జమున కొట్టు వదలనంది. పొలంపని మాత్రం ఒకతెని కిచ్చింది.

జమున భర్తపోయి ఒకసంవత్సరం కావచ్చింది. కుర్రాడు, కొట్టు, పొలం మంచి దన్నాగా వున్నాయి. జమున వ్యాపారంలో మంచి అనుభవం సంపాదించింది. ఎవరితో ఎంత లాలనగా నవ్వుతూ మాట్లాడితే సుకేలా అమ్ముడుపోయ్యేది తెలుసుకుంది. ఈ తతంగం ఊళ్లో పెద్దలకు చిరాకు పుట్టిస్తున్నా జమున పట్టించుకోనట్టు తిరిగేది; ఇప్పుడు కుర్రాడికి రెండో ఏడు. వాడే ఆ యింటివారసుడు. ఇలా జమున జీవితం కొంతవరకూ స్థిరపడిపోయింది. కాని ఏదో లోపం ఎక్కడో దాగివుండేది. ఎవరన్నా లాలనగా తనవంక చూసినప్పుడు రక్తం నేలెక్కడం, ఊపిరిబిగపట్టడం, శరీరం పులకించడం జరిగేది. రాత్రిళ్లు ధన్తి గుర్తొచ్చినప్పుడల్లా ఒక నిట్టూర్పు విడచేది. అప్రయత్నంగా కుర్రాడి చేతులు, శరీరం వక్షంమీదికి లాక్కొని గట్టిగాముద్దాడేది. కుర్రాడు ఏడ్చినా వదలిపెట్టేది కాదు. నిజానికి యీబాధ ధరించలానిదే అని చెప్పాలి. అయినా జమున తన జీవితంలో వీన్ని జయిస్తానుకోనేది. జయించాలనికూడా ప్రయత్నించేది. కొంతకాలానికి యీ యావ్వనం సడలిపోయి వ్యాధ్యక్యం రానీ వస్తుందికదా అనుకుంది. కాని యదు దూతలా తాసిల్దారొస్తున్న సంగతి జమునకేం తెలుసు!

సాగ్రాకి ఆఫీసర్లు రావటంలాలా అరుదు. అసలు వచ్చేఅవసరం వుండేదికాదు. అంతా బ్రాహ్మణ బిడ్డలే కాబట్టి భూనీలు, దొంగతనాలు జరగవి కావు. చిన్నచిన్న తగాదాలు తీర్చడానికి పంచాయితీ వుండనేవుంది. ఎప్పుడన్నా, ఎవరన్నా రావాలనుకున్నా అరణ్యాలు, కొండలు, వాగులు అడ్డగించేవి. ఇటువంటి పరిస్థితుల్లో తాసిల్దారుగారిరాక అందర్నీ కలవర పరిచింది.

తాసిల్దారు అందంగా వుంటాడు. కండలుతిరిగినశరీరం, దానికితగ్గ హుందాతనంవుంది. మొహంలోగర్వం తొణికిసలాడుతుంది. వీటన్నిటికితగ్గట్టుకోటు, హేటు ఉన్నాయి. జమున తన కొట్టుముందునుంచి గుర్రం మీద వెడుతున్న తాసిల్దార్ని చూసింది. ఇక్కడున్న కుర్రాళ్ళు ఝుంఝు పోగుతప్ప ఈ సూట్లూ బూట్లూ ఎరగరయ్యె. జమున ఈ కొత్తరకపు మనిషివంకచూసి బిత్తరపోయింది. తాసిల్దారుకూడా ఆగి నిఘాగా చూసే సరికి జమున నిశ్చేష్టురాలై చేతిలో త్రాసు పడిపోయేవరకూ మేటకోలేక పోయింది.

కచేరి ఒక పెద్ద చెట్టు క్రింద ఏర్పాటు చేశారు. తాసిల్దారుగారు ఒక మంచి కుర్చీమీద కూర్చున్నారు. చుట్టూ నిలబడ్డ సాగ్రా ప్రజలంతా భయంతో వణికిపోతున్నారు. దేవుడ్ముందు సామాన్య మానవులు తమ కార్యాలు విన్నవించు కుంటున్నట్టుందా దృశ్యం.

గుమాస్తా అబ్దుల్ రహీమాన్ తన బలికగడ్డం సర్దుకుంటూ అన్నాడు "ఏరా గాడిదకొడకా, గడ్డిమోపులు తెచ్చావా?"

"చిత్తం. నాలుగు గడ్డి మోపులు తెచ్చావండి." గాడిద కొడుకు సమాధానం చెప్పాడు.

"నాలుగు గడ్డిమోపులట్రా నువ్వు తెచ్చేది. కోళ్ళ సంగతే మన్నావ్?" మళ్ళీ తాసిల్దారు వంకచూసి అన్నాడు "యీ ప్రాంతానికి తమబోటి పెద్దలు రాకపోవటం పెద్దలోటయి పోయిందండి. ఈ వెధవలకి ఎవర్తో ఎలా వ్యవహరించాలో తెలీదు. పొర్తి అడెని జాతి."

గ్రామ పెద్ద భయపడుతూ అన్నాడు. "అయ్యా! ఇది బ్రాహ్మణులుండే పల్లె అని ఏలినవారికి మనవి చేసుకుంటున్నాను. ఇక్కడ కోళ్ళను పెంచేవారు, తినేవారు లేరు. ఎక్కడి నుంచయినా తేవటానికి ఈపరిసరాల్లో మరో గ్రామ మయినా లేదు."

దఫేదారు ఖుసీరాంగర్జించాడు. "ఏరాకుక్క! ఏమిటి వాగుతున్నావ్. ఈ వెధవని చెట్టుకుకట్టేసి కొరడాతో కొట్టండి. పెద్దలతో మాట్లాడే పద్ధతే తెలీదు."

గ్రామపెద్ద వణికి పోవటంచూసి తాసిల్దారు తన సన్నమీసాలు వడేస్తూ అన్నాడు. "పోనీ పాపం, నిజం చెప్పాడు. సరే, నువ్వు గ్రామపెద్దవి కదూ?"

"చిత్తం."

"నీపేరు?"

"సత్యనారాయణ్ అంటారండి."

తాసిల్దారు నవ్వుతూ అన్నాడు "నువ్వు చాలా అమాయకుడివి సత్యనారాయణ్. మంచిది, రాత్రికి మా బసక్కడికి రా."

"చిత్తం! తెలుకు ఎక్కడ వసతిగా వుంటుందో అక్కడే ఏర్పాటు చేస్తాం."

తాసిల్దారు కొద్దిగా ఆలోచించి అన్నాడు "నాకు చాలా వున్నదు కాణం డాబా అయితే బాగుంటుందనుకుంటాను. డాబామీద సుఖంగా నిద్రపోవచ్చు."

"అది జమునఅనే విధవలాలిదండీ."

"అవునవును. అదే. అది జమున యిల్లా.....జమున!"

"చిత్తం! గత సంవత్సరం దాని భర్త రాకుధిరోసా ఆ వాగులో కొట్టుకుపోయాడు."

"సరే, అక్కడే వుంచిది. ఏమంటావ్ సనుటానామ్!"

ఘనటారాను చేతులు తోపించి అన్నాడు. "చిత్తం. మంచిస్థలాన్నే ప్రభువులు ఎన్నుకున్నారు. ఊరి బయట, చక్కని డాబా, వల్లనిగాలి....."

గ్రామపెద్ద అన్నాడు. "ప్రభువులు అనుగ్రహిస్తే మా డాబా మరింత విశాలంగా, నివాస యోగ్యంగా వుంటుంది."

"తప్పకుండా. ప్రభువులు తక్కుడికే నేర్పేస్తారు." గుమాస్తా వారించాడు.

జమున ఆ రాత్రి గ్రామపెద్ద యింట్లో వుంది. మగ్నాడు దుకాణానికికూడా వెళ్ళలేదు. మూడో రోజుకూడా యిల్లు ఖాళీకాలేదు. సాగ్రా వాతావరణం ఆయన్ని బాగా ఆకర్షించింది. పగలల్లా అడవుల్లో వేటాడటం, సాయంత్రం కచేరీ' అక్కడ గ్రామప్రజలంతా పోగవుతారు. ప్రభువులు తమ కోరికలు నివేదించుకుంటారు. ప్రజలు వాటిని నెరవేర్చుతారు.

తాసిల్దారుగారికి ఆ గ్రామం శిస్తు చాలా తక్కువగా కనిపించింది. ఈలోగా ఆయనొక రిపోర్టు తయారు చేసి పెట్టేశాడు. రిపోర్టులో ప్రజలు ప్రభుత్వానికి ద్రోహం తలపెడుతున్నారని, ప్రభుత్వం అనుమతిలేకుండా అడవుల్లో ప్రవేశిస్తున్నారని, చేకు, దేవదారు మొదలైన వృక్షాలు నరికి అడవులు నష్టపరుస్తున్నారని విశదీకరించుడుండి. గ్రామపెద్ద శిస్తుబకాయి చెల్లించనేలేదు. అసలు ప్రతిఫసలీ బకాయి లేకుండా చెల్లిస్తున్నాడో లేదో అంతు దొరకడంలేదు. పైవిషయాలన్నీ సక్రమంగా పరిశీలించమని అనుచరుల్ని తాకీదుచేశాడు. నేరం బుజువైందా వాళ్లని ఉద్యోగంనుంచి తొలగించి రెండన్నర సంవత్సరాలు కఠినశిక్ష విధించాలని ఆయన సంకల్పం.

తాసిల్దారు బంట్లకి సందు దొరికేసరికి గ్రామంలో స్వైరవిహారం సాగించారు. వాళ్ళ కోపాలంతికి అప్పటికే ముగ్గురు కొత్తకోడళ్ళు బాధపడేవి, దులారి, ఛేతరి ఆహుతయి పోయారు. దారిద్ర్యం అభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని నంపేసింది. ఆకలి వాళ్ళచేత వరసపెట్టి అన్నిపనులూ చేయిస్తుంది. వాళ్ళకున్న ఒక్క ఆసరా చారెడు భూమి. కులగౌరవం, ప్రతిష్ఠచూసుకుంటే భూమి పోతుంది. భూమి లేందే బతకడం కష్టం. వాళ్ళు చావలేరు. కాని ఒక్క జమున మాత్రం చచ్చినాసరే తాసిల్దారు మొహం మాడనంది. చనిపోయిభర్తమీద, కుర్రాడిమీద ఒట్టు కూడా పెట్టుకుంది.

కాని జమున మొండిపట్టు గ్రామానికే ముప్పుతెచ్చి పెట్టింది. అప్పుట్నించీ యిద్దరు ముగ్గురు గ్రామస్తులు ఆమీద నించ బడ్డారు. వాళ్ళ గడ్డాలు వుంచడిజాబ్లో యిస్తం వచ్చినట్టు కొట్టి తలతుక్కోకుండా చేశారు. జమునవాళ్ళ యింటి కోడలయినా, బిడ్డయినా పంపించేవాళ్ళే. కాని జమునని ఒప్పించడం వాళ్ళ చేతుల్లో పని కాదు. కాళ్లూ చేతులూ పట్టుకున్నారు. బుజ్జగించారు. చివరికి బెదిరించినా లాభంలేక పోయింది. అటుతాసిల్దారుగారికి గడ్డిమోపులు, కోడిగుడ్లు, కోళ్లు సప్లయిచేయలేక వాళ్ళదుంప తెగుతోంది. అసలు జమున మొదట్నుంచి వాళ్ళమాటలని కొట్టుమీద కూర్చోకుండా ఏమూలన్నా పడివుంటే యీ బాదరబందీ వచ్చిపడేదికాదు. ఆనాడు నీతిగా వుండమంటే అలా అంది; యీనాడు ఆవినీతికి పాల్పడమంటే యిలా అంటుంది.

జమున ఆవూ పెత్తిన వాళ్లందర్నీ వరసపెట్టి కడిగేస్తుంది. "నాకు దిక్కూ మొక్కూ లేదనేగా మీరు నోటికొచ్చినట్టు కూసేది. ఆయనసే వుంటే ఒక్కొక్క వెధనీ తన్ని తగిలేసేవారు."

ఛేతరి మండిపడింది. "ఆఁ... ఆఁ...అన్నీ అయ్యేవి. నీ మొగుడే వుంటే మా అందరోళ్ళూ విప్పుకుముందే నిన్ను బరబరా యీడ్చుకు పొయ్యేవాడు." ఛేతరి అంతకన్నా ఎక్కువ మాట్లాడలేక పోయింది. బాధ, కోపం కళ్ళల్లో పొంగేయి. ఆమె ఏడవటంచూసి రాకుడేవి, దులారికూడా ఏడ్చారు.

మన్నాడు జమున వెళ్ళాలా వద్దా అని ఆలోచనలోపడింది. ముందు నయ్యి వెనకి గొయ్యి. ఒక ప్రక్క గ్రామంలో పెద్దలంతా అవమానించబడటం చూస్తూనేవుంది. శిస్తు పెరిగినా, ఎవరైనా జైలుకువెళ్ళినా దానికి తనే బాధ్యురాలవుతుంది. జీవితాంతం వరకూ అందరి తిట్లూ పడాలి. ఆత్మహత్య చేసుకుంటే ఊరి చెవ వదిలిపోతుందేమో అనుకుంది. కాని కుర్రాడు గుర్తొచ్చాడు. లాభం లేదనుకుంది. కాని ఏంచెయ్యాలనే ప్రశ్న అలాగే వుండిపోయింది.

పోనీ గ్రామంకోసం తాను యీ మాత్రం త్యాగం చెయ్యకూడదా! గ్రామ పెద్ద ఇంతకంటే మించిన త్యాగం లేదన్నాడు. అసలిది పాపం కాదు, శాస్త్రోక్తమే యీ రకంగా యిలేలను మేలు చెయ్యటం పుణ్యం అనికూడా నచ్చచెప్పాడు.

(మిగతా రేపటిలో)

'చైనా పారిశ్రామికాభివృద్ధికి సోషలిజమే శరణ్యం'

చైనాలో సోషలిస్టు పరివర్తననుగూర్చి షాంగ్‌హై పారిశ్రామికవేత్త అభిప్రాయం

సోషలిస్టు పరివర్తన వలనసే చైనాలో పరిశ్రమలు అభివృద్ధిచెంది దేశంఆర్థికంగాపటిష్ఠవంత మవుతుందని షాంగ్‌హైలోని పెద్ద పెట్టుబడిదారులలో ఒకడైన జెంగ్‌యూజెన్ తెలియజేశాడు.

ఇటీవల చైనాలో వ్యక్తిగత పెట్టుబడిదారుల క్రిందవున్న పరిశ్రమలను పెట్టుబడిదారుల - ప్రభుత్వ సమిష్టి యాజమాన్యంలోకితీసుకుంటున్నారు. ఈ సోషలిస్టు పరివర్తనను గూర్చి నవచైనా వార్తాసంస్థ విలేఖరి జెంగ్ యూజెన్‌ను కలుసుకొని యింటర్‌వ్యూ చేసినప్పుడు ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను యీ క్రింద పొందుపరుస్తున్నాం.

జెంగ్ యూజెన్ షాంగ్‌హై సుంగ్ పింగ్ పత్తిమిల్లుల జనరల్ మేనేజరు. ఈయన కుటుంబానికి ఎనిమిది నగరాలలో డెబ్బిమిల్లులు, పిండిమిల్లులు, యంత్రపరికరాలు తయారుచేసే ఫ్యాక్టరీలు అన్నీకలిపి మొత్తం 24 మిల్లులు వుండేవి.

"నేను సోషలిస్టు పరివర్తనను బలపరచడం వలన రాజకీయంగానూ యితరత్రా ప్రజలలో నాకు పలుకుబడి పెరిగింది" అని జెంగ్ నవచైనా వార్తా సంస్థవిలేఖరితో చెప్పాడు. ఆ విలేఖరి జెంగ్‌తో జరిపిన ఇంటర్‌వ్యూను గురించి యిలా వ్రాస్తున్నాడు:

ఒక పెద్ద తోటలో అందంగా అలంకరించిన స్వంతభవనంలోకి జెంగ్‌ను ఆహ్వానించాడు. ఒక కిటికీ దగ్గర పెద్ద పియానో వుంది. తన నలుగురు కూతుళ్ళలోనూ ఒక అమ్మాయి సంగీత విద్యార్థిని అని తెలియజేశాడు.

ఆయన అప్పుడే బయటనుంచి యింటికి తిరిగి వచ్చాడు. షాంగ్‌హై పరిశ్రమల వాణిజ్య మండలికి జెంగ్ యూజెన్ ఉపాధ్యక్షుడు. షాంగ్‌హైలో పెట్టుబడిదారుల యూజమాన్యంలోకి మార్చడానికి జరుగుతున్న కృషివలన ఆయనకు కలతవారంలో తీరిక దొరకలేదు. 'మీరు పెట్టుబడి దారుడిగా వుంటూ సోషలిజాన్ని ఎందుకు బలపరుస్తున్నారు." అని నేను ప్రశ్నించాను. "అవును. నేను పెట్టుబడి దారుడినే. కాని నేను చైనాదేశస్థుడనుకూడానాను. నేను చైనా దేశీయుడిగా మీతో మాట్లాడుతున్నాను" అని జెంగ్ జవాబిచ్చాడు.

"నిన్న సోషలిస్టు పరివర్తనను బలపరుస్తూ జరిగినసభలలో మీవాళ్ళంతా పాల్గొన్నారు. వ్యాపారస్థుల తల్లులు, భార్యల సమావేశానికి నా భార్య వెళ్ళింది. చిన్న తమ్ముడు యువవ్యాపారస్థుల సభకు హాజరయ్యాడు. ఇరవైని పెకింగ్‌లో జరిగిన యువవ్యాపారస్థుల సమావేశానికి ప్రతినిధిగా ఎన్నుకున్నారు. చిన్నమ్మాయిలు ముగ్గురూ మాధ్యమిక పాఠశాలలో చదువుకుంటున్నారు. వీళ్ళు వ్యాపారస్థుల పిల్లల సమావేశానికి వెళ్ళారు. వాళ్లంతా సోషలిస్టు పరివర్తనను బలపరుస్తూ ప్రసంగించారు.

"పెట్టుబడిదారీ దేశాల్లోని మిత్రులు చాలామంది మేం సోషలిజాన్ని బలపరచడంచూచి ఆశ్చర్యపోయారు. నువ్వు వుంటున్న స్వంతి యిల్లు యింకా నీకిందే వుందా? అని కొంతమంది ప్రశ్నించారు. మరికొంతమంది నన్ను పెట్టుబడిదారుడి బురఖా వేసుకున్న కమ్యూనిస్టేమోనని అనుమానించారు. దేశ విముక్తికి పూర్వం నేను కమ్యూనిస్టుల పెప్పుడూ కలుసుకోలేదనీ, వాళ్ళంటే నాకు హడలుగా వుండేదనీ నేను ఆ మిత్రులతో చెప్పాను. ట్యునిస్ నుంచి వచ్చిన మిత్రుడు ఒకాయన మా యింటికివచ్చి పరిశ్రమల స్థితిగతులను స్వయంగా చూచాక, నా అనుభవాలనుగూర్చి విన్నాక చైనా వచ్చినప్పుడు తినకు వున్న అనుమానాలన్నీ తొలగిపోయాయని ఆయన నాకు చెప్పాడు."

తరువాత జెంగ్ తన తండ్రి పిన తండ్రీ పరిశ్రమలను స్థాపించడానికి మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఎంత కష్టపడిందీ చెప్పుకొన్నాడు. యుద్ధం అయిపోయిన తరువాత సామ్రాజ్యవాదుల హుంకారంలోనూ, తరువాత జపానువాళ్ళకింద